క్లుప్తంగా

5న 'విశ్వవిఖ్యాత' గ్రంథ పరిచయ సభ

గుడివాడ రూరల్: దివంగత నందమూరి తారక రామారావు జీవితాన్ని కవితాత్మకంగా కవి వసుధ బసవేశ్వరరావు రచించిన 'విశ్వ విఖ్యాత' గ్రంథ పరిచయ సభ స్థానిక సీఐటీయూ భవనంలో ఈనెల 5వ తేదీన నిర్వహిస్తున్నట్లు సాహితీ స్రవంతి పట్టణ ప్రధాన కార్యదర్శి జి.మాల్యాద్రి గురువారం తెలిపారు. ఏఎన్ఆర్ కళాశాల చరిత్ర అధ్యాపకులు కోగంటి గాంధీబాబు, డైట్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ ఎంవిజి ఆంజనేయులు, కవయిత్రి సాయిలక్ష్మిలు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొంటారని, ఎన్టీఆర్ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మాల్యాద్రి కోరారు.

రేపు 'బాలతోషిణి' కార్యక్రమం

గుడివాడరూరల్: పట్టణంలోని సత్యనారాయణపురంలో ఈనెల 4న ఉపద్రష్ట సత్రంలో 'బాలతోషిణి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భారతీ బాలకేంద్ర నిర్వాహకులు పిన్నమనేని భవానీ గురువారం తెలిపారు. నాగవరప్పాడులోని ఆర్‌కే జూనియర్ కళాశాల సౌజన్యంతో నిర్వహించే ఈ కార్యక్రమంలో బాల, బాలికల బాలకేంద్రం అనే సంస్కృత భారతి సంస్థ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సరళ సంస్కృతం, పాటలు, ఆటలు, సుభాషితాలు, కథలు, సంభాషణలపై ఎన్నో కార్యక్రమాలను ఉచితంగా నేర్పుతామని ఆమె వివరించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. సభాధ్యక్షుడిగా ఉపద్రష్ట రామస్వామిశాస్త్రి, గౌరవ అతిథిగా చోడవరపు విజయ్‌కుమార్, ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ పాల్గొంటారు. సంస్కృత ప్రియులు, సాహితీవేత్తలు, చిన్నారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

చెత్త నుంచి సంపద తయారు చేయాలి

అడ్డాడ(పామర్రు): గ్రామ పంచాయతీల్లో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఈవోపీఆర్డీ ఏ విజయ్ కుమార్ అన్నారు. మండలంలోని అడ్డాడ, పెద మద్దాలి గ్రామాల్లో చెత్తసంపద కేంద్రాలను ఆయన గురువారం తనిఖీ చేశారు. ఆయా గ్రామాల్లో సంపద కేంద్రాలను, వ్యక్తిగత మురుగు దొడ్లనిర్మాణాల పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామంలో మంజూరైన వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఆర్ సుబ్రమణ్యేశ్వరరావు, స్థానికులు పామర్తి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి చదువుకు క్రికెటర్ ప్రణవి సాయం

గుడ్లవల్లేరు: వడ్లమన్నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి చదువుతున్న పేద విద్యార్థి దారపురెడ్డి బాల హేమంత్‌కు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వైస్ కెప్టెన్ వెలగపూడి ప్రణవీ చంద్ర రూ.25 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ హైస్కూల్లో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న ప్రణవి మేనత్త లక్ష్మీకుమారి ఈ ఆర్థిక సాయాన్ని గురువారం అందజేశారు. హేమంత్‌కు ఈ ఆర్థిక సాయాన్ని ఏటా అందజేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా కమిటీ జిల్లా డైరెక్టర్ పెన్నేరు ప్రభాకరరావు, ఎంపీటీసీ మండా దిలీప్, గరికపాటి వెంకటేశ్వరరావు, హెచ్ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట విరుద్ధం



తోట్లవల్లూరు: లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట విరుద్ధమని తోట్లవల్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ సాయిప్రసన్న పేర్కొన్నారు. స్థానిక జెడ్పీ పాఠశాలలో, బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండం చట్టంపై ఆమె గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. పుట్టబోయే బిడ్డ ఆడ, మగ అనే విషయం తెలియచేయరాదన్నారు. అలా చేస్తే చట్ట ప్రకారం శిక్ష, జరిమానా విధిస్తామని సాయిప్రసన్న తెలిపారు. అర్హత లేని ఆసుపత్రుల వారు లింగ నిర్ధారణ పరీక్షలు, అబార్షన్లు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆడబిడ్డను కాపాడుకోవటం ద్వారా సృష్టిని రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ మాధవి, ఎంపీహెచ్ఈఓ మాణిక్యం, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

7న ప్రముఖులైన మహిళలకు సన్మానం

పామర్రు: పద్మశ్రీ ఘంటసాల ఎస్పీ బాలు స్మారక సంగీత కళాపీఠం ఆధ్వర్యంలో ఈనెల 7న అంకమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో మహిళా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు కళాపీఠం అధ్యక్ష ఉపాధ్యక్షులు కాటూరి వెంకట మురళీ కృష్ణ, కోటి పాండురంగారావులు గురువారం తెలిపారు.వారు మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో ప్రముఖులైన 10 మంది మహిళలను గుర్తించి సన్మానిస్తామన్నారు. కళాపీఠం సభ్యులు, కళాభిమానులు అందరూ పాల్గొనాలని కోరారు.

ఆనందమని పింఛన్

- నియోజకవర్గంలో 35,293 మందికి పింఛన్లు
- రూ.10,15,36,250 కోట్లు జమ

కైకలూరు నియోజకవర్గంలో పెన్షన్ల వివరాలు..

మండలం	లబ్ధిదారులు	మంజూరైన నిధులు (కోట్లలో)
కైకలూరు	9383	రూ.2,79,81,750
కలిదిండి	9373	రూ.2,94,68,250
మండవల్లి	6964	రూ.1,90,34,250
ముదినేపల్లి	9073	రూ.2,50,52,250
మొత్తం	35293	రూ.10,15,36,250



కైకలూరులో పింఛను అందిస్తున్న వలంటీర్లు

కైకలూరు: ఎలాంటి రాజకీయ సిఫార్సులకు తావులేదు.. ఎవరికీ ముడుపులు ఇవ్వాల్సిన అవసరం లేదు.. అర్హతే ప్రామాణికంగా పింఛన్లు మంజూరవుతున్నాయి. సూర్యోదయం ముందే వలంటీర్లు ఇంటి గుమ్మాలకు వెళ్లిచిరునవ్వుతో పింఛను నగదును అందిస్తున్నారు.

వీరికే పింఛన్లు..

వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, చేనేత, కల్లుగీత కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఇటీవల పెంచిన నూతన పింఛన్లుతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛను అందిస్తున్నారు.

కైకలూరు నియోజకవర్గంలో..

నియోజకవర్గంలో మొత్తం రూ.10,15,36,250 కోట్లను 35,293 మంది పింఛనుదారులకు ఈనెలలో అందిస్తున్నారు. ఈ ఏడాది వలంటీర్లతో పాటు నూతనంగా నియమితులైన గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి పింఛను నగదును పంపిణీ చేస్తున్నారు. కై కలూరులో వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ దండే పుష్పలత ఇటీవల నియామితులై గృహసారథులతో కలసి పింఛన్లు పంపిణీ చేశారు. కైకలూరు సచివాలయం-3 పరిధిలో పింఛన్లును వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, ఎస్‌డీ.భాషా, రఫీ అందించారు. ముదినేపల్లి మండలం పెనుమిల్లి గ్రామంలో సచివాలయ పార్టీ కన్వీనరు వీరమల్లు కొండలరావు వలంటీర్లుతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ విధంగా నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో దాదాపు 90 శాతం పైగా పింఛన్లను మొదటి తేదీనే అందించే లక్ష్యంతో కృషి చేస్తున్నారు.

జగన్‌నన్న చల్లగా ఉండాలి..



నా భర్త చనిపోయి పది సంవత్సరాలు అవుతోంది. గతంలో అరకొర పింఛను అందుకున్నాను. ముఖ్యమంత్రిగా జగన్ మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత పింఛను పెంచారు. ఈ ఏడాది జనవరి నుంచి నాకు రూ.2750 పింఛన్ అందిస్తున్నారు. సీఎంకు నా ధన్యవాదాలు తెలుపుతున్నా.

– బి.పార్వతి, వితంతు పింఛన్ లబ్ధిదారురాలు

వలంటీర్ల సేవలు బాగున్నాయి...



ప్రతి నెలా 1న వలంటీర్లు ఇంటికి వచ్చి పింఛన్లు అందిస్తున్నారు. నా భర్త మరణించారు. నాకు పెంచిన పింఛను జనవరి నెల నుంచి వస్తోంది. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి ప్రజలతో పాటు అవ్వాతాతల ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయి. చెప్పిన హామీలను సీఎం అమలు చేస్తున్నారు.

– గాజులపల్లి సామ్రాజ్యం, వితంతు పింఛన్ లబ్ధిదారురాలు

అపార్టుమెంట్‌లో విద్యుత్ మీటర్లు దగ్ధం

తప్పిన పెను ప్రమాదం



గుడివాడ రూరల్: స్థానిక నాగవరప్పాడులోని కేపీఆర్ అపార్టమెంట్‌లో గురువారం షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగింది. అగ్నిమాపకశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని నాగవరప్పాడు సమీపంలోని లింగవరం రోడ్డులో కేపీఆర్ అపార్టమెంట్‌లో షార్ట్ సర్క్యూట్ సంభవించింది. అపార్టుమెంట్‌లోని కరెంట్ మీటర్లు ఉన్న ప్యానెల్ బోర్డు ఒక్కసారిగా తగలబడిపోయింది. దీంతో అపార్టుమెంట్ మొత్తం పొగతో నిండిపోయింది. వెంటనే స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదని అగ్నిమాపక అధికారులు వివరించారు.



సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం

పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

నెమ్మలూరు(పామర్రు): ప్రతి ఒక్కరికీ సురక్షిత తాగునీరు అందించటమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని నెమ్మలూరు గ్రామంలో సురక్షిత తాగునీటి ప్లాంట్‌ను గురువారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. తన సొంత నిధులు రూ.2 లక్షలతో ప్లాంట్‌ను నిర్మించామని తెలిపారు. తాగునీరు ఉచితంగా తీసుకోవచ్చన్నారు. వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ట్యాంక్‌లను ఎప్పటి కప్పుడు శుభ్రం చేయాలని నీటిలో బ్లీచింగ్ పౌడర్‌ను కలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డి.అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కే స్వరూపరాణి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పీరత్నకుమారి, టీ శ్రీనివాసరావు, గ్రామసర్పంచ్ నూకల గోపాలం, పార్టీ నాయకులు పెయ్యల రాజు, కాకర్ల శివ శంకర్, బి.అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నెమ్మలూరులో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

ఎమ్మెల్యే డీఎన్నార్

కై కలూరు: లబ్ధిదారులకు కేటాయించిన నివాస స్థలాల్లో ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ఆదేశించారు. కై కలూరు వైఎస్సార్ జగనన్న లే అవుట్లో ఇంటి నిర్మాణాలను ఆయన గురువారం పరిశీలించారు. ఆర్త హోమ్స్ ఎండీ నారాయణరెడ్డితో నాణ్యత నిర్మాణాలపై చర్చించారు. కార్యక్రమంలో మండవల్లి ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గా ప్రసాద్, మండవల్లి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వరరావు, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు బేతపూడి ఏసోబురాజు, హౌసింగ్ ఏఈ శేఖర్ పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ..

తామరకొల్లులో క్రైస్తవ ఉజ్జీవ సభల ముగింపు ఉత్సవంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 50 ఏళ్ల చరిత్ర పుస్తకావిష్కరణ చేశారు. ఎమ్మెల్యే ఇంటి వద్ద నైమిషారణ్య పీఠాధిపతి బాల బ్రహ్మానంద సరస్వతీ డీఎన్నార్‌ను కలిశారు. పెద్దింట్లమ్మ జాతరలో ప్రవచన కార్యక్రమం నిమిత్తం వచ్చిన స్వామిజీని ఎమ్మెల్యే సత్కరించారు.



జగనన్న గ్రీన్ విలేజ్‌లో నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ఆకట్టుకున్న లేగదూడల ప్రదర్శన

మండవల్లి: గన్నవరం పశుగణాభివృద్ధి సంస్థ సహకారంతో మండలంలోని కానుకొల్లు పశువుల ఆసుపత్రి వద్ద గురువారం లేదగూడల ప్రదర్శన నిర్వహించారు. కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి పశు సంతతిని అభివృద్ధి పరచి రైతులకు ఆర్థిక అభివృద్ధి చేకూర్చడం ప్రధాన ఉద్దేశమని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డీవీ వరప్రసాద్ పేర్కొన్నారు. మేలుజాతి దూడలను పోషించే రైతులను ప్రోత్సహించటానికి కార్యక్రమం నిర్వహించామన్నారు. 15 ఆవు దూడలు, 18 గేదె దూడలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. 52 మంది రైతులు ప్రదర్శనలో పాల్గొన్నారు. కానుకొల్లు సర్పంచ్ ఎన్ థామస్, లింగాల ఎంపీటీసీ సభ్యులు కె.నాయన బాబు హాజరై గెలుపొందిన రైతులకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి కె.శివనాగప్రసాద్‌కు చెందిన ఆవుదూడకు, రెండో బహుమతి శాయన నాగరాజుకు చెందిన గేదెదూడ, మూడో బహుమతి జె.వీరబాబుకు చెందిన ఆవు దూడకు అభించాయి. గన్నవరానికి చెందిన ఈఓ డీఎల్‌డీఏ జి.శ్రీనివాసరావు, డాక్టర్ హరిత, కానుకొల్లు పశువుల డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.



లేగదూడల ప్రదర్శనలో పశుసంవర్ధక శాఖాధికారులు

కరాటే పోటీలో సత్తా చాటిన దీక్షిత

గుడివాడరూరల్: గత నెల ఫిబ్రవరి 26వ తేదీన ఒంగోలు హరిప్రియ ఫంక్షన్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్ ఇంటర్ స్టేట్ కరాటే ఇన్విటేషన్ ఛాంపియన్ షిప్-2023 పోటీల్లో గుడివాడ డాక్టర్ కేకేఆర్స్ గౌతమ్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని కె.దీక్షిత 10 సంవత్సరాల వ్యక్తిగత కటా విభాగంలో ద్వితీయ స్థానం సాధించింది. దీక్షితను, ఆమెకు తర్ఫీదు ఇచ్చిన కోచ్ ఎస్.వెంకటేశ్వరరావులను పాఠశాల ప్రిన్సిపాల్స్ సత్యారామ్, జ్యోతి, జబ్రీనాలు గురువారం అభినందించి సత్కరించారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన ఇలా..

కై కలూరు(కలిదిండి): ఎమ్మెల్యే డీఎన్నార్ శుక్రవారం పర్యటన వివరాలను కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఉదయం 8.30 గంటలకు శృంగవరప్పాడు గ్రామంలో కలువ బోనాలను ప్రారంభిస్తారు. ఉదయం 10.00 గంటలకు పండిరిపల్లిగూడెం గూడెంలో ప్రభల ఉత్సవాన్ని ప్రారంభిస్తారు. సాయంత్రం 5.00 గంటలకు కొల్లేటికోటలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. రాత్రి గం. 8.00 గంటలకు కలిదిండిలో మరియమాత మహోత్సవాల్లో పాల్గొంటారు.

కైకలూరు సీడీపీఓగా ఆనంద్



కై కలూరు: ఐసీడీఎస్ కై కలూరు ప్రాజెక్టు సీడీపీఓగా బందెల ఆనంద్ నియామితులయ్యారు. ఆయన బంటుమిల్లి నుంచి బదిలీపై కై కలూరు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన సెక్టారు సూపర్‌వైజర్లతో గురువారం కై కలూరు ప్రాజెక్టు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారాన్ని సకాలంలో అదజేయాలని, కేంద్రాల నిర్వహణలో సమయపాలన పాటించాలని పేర్కొన్నారు.

జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడికి సన్మానం



గుడివాడరూరల్: జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన పోలిమెట్ల జయరాజును స్థానిక ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ అభిమానులు, నాయకులు గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ముఖ్యంగా క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. గుడివాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కొడాలి నాని సైతం క్రైస్తవులకు సహకారం అందిస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి వెంపటి సైమన్, ఏపీ పాస్టర్స్ ఫెలోసిప్ అధ్యక్షుడు శ్యాంబాబు, రాష్ట్ర కో ఆర్డినేటర్ ఎం.సువర్ణబాబు, గన్నవరం క్రిస్టియన్ మిషనరీ గంధ్రపు సురేష్‌బాబు, ఎయిమ్స్ కోచింగ్ సెంటర్ ఫౌండర్ చోరగుడి ఇశ్రాయిల్, రాజులు పాల్గొన్నారు.

సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆదేశం

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు(కలిదిండి): విద్యుత్ వైర్లు, డ్రెయిన్ల సమస్యలను స్థానిక ప్రజలు కైకలూరు ఎమ్మెల్యే డీఎన్నార్ దృష్టికి తీసుకురాగా తక్షణం పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) ప్రజలకు మాట ఇచ్చారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం పెదలంక గ్రామంలో గురువారం నిర్వహించారు. దివంగత సీఎం వైఎస్ఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే డీఎన్నార్ నివాళులర్పించారు. సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. రేషన్ సరఫరా వ్యాను వద్ద బియ్యాన్ని కార్డు దారుడికి అందించారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ ఐనాల బ్రహ్మాజీరావు, వైస్ ఎంపీపీ కూసంపూడి కనకదుర్గా రాణి, గ్రామ సర్పంచ్ మోకా లక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు రావడి బాలబాలజీ, ఏఎంసీ వైస్ ఎంపీపీ రవికుమార్, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు గద్దె ఆనంద్ కుమార్, ఎస్ఐ మణికుమార్, ఈఓపీఆర్డీ శ్రావణ్ కుమార్, విద్యుత్‌శాఖ ఏఈ మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.



పెదలంక గ్రామంలో మహిళకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

వీల్‌చైర్ అందజేత

ముదినేపల్లి రూరల్: స్థానిక భవిత కేంద్రం విద్యార్థికి ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ గురువారం వీల్ చైర్ అందజేశారు. గతేడాది సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లలకు పరికరాల నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థి కిషోర్‌కు వీల్‌చైర్ అందించామని తెలిపారు. ఎంఈఓ రామారావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శీలం రామకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు కోమటి విష్ణువర్ధన్, మత్రివాడ సుధాకర్‌రెడ్డి, దివి సతీష్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు అవగాహన

వెంట్రప్రగడ (పెదపారుపూడి): మండలంలోని వెంట్రప్రగడ సచివాలయం వద్ద జగనన్న లేఅవుట్ ఇళ్ల నిర్మాణ పనులపై ఈవోపీఆర్డీ ఎం.నాగిరెడ్డి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో 500 మంది పైగా ఇళ్ల పట్టాలు అందాయన్నారు. లబ్ధిదారులకు ఇబ్బందులకు లేకుండా లేఅవుట్‌లో తాగునీరు, రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. వెంటనే బిల్లులు వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ సీహెచ్ రమణారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హెహనాజ్, పంచాయతీ కార్యదర్శి సాగర రాణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ

పామర్రు: అంతర్జాతీయ కరాటే పోటీల్లో హైస్కూ ల్ కరాటే కోచ్, విద్యార్థినికి కరాటేలో బ్లాక్ బెల్టు సాధించారని ఏఎస్ఎం ప్రిన్సిపాల్ ఏ పూర్ణచంద్రారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక యలమర్రు రోడ్డులోని ఏఎస్ఎం హైస్కూల్‌లో విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గత నెల 25వ తేదీన చెన్నైలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో మనాటే కా షిటేదియో వారి ఆధ్వర్యంలో కరాటే బ్లాక్ బెల్టు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కరాటే కోచ్ అయిన వీవీఎస్ రామకృష్ణ ఐదో డిగ్రీ బ్లాక్‌బెల్టు టెస్టులో ప్రతిభ కనబర్చి బెల్టు సాధించారని అన్నారు. హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న కీర్తన ఫస్ట్ డిగ్రీ బ్లాక్ బెల్టు సాధించినట్టు తెలిపారు. వీరికి బ్లాక్ బెల్టు ఎయిత్ డే అయిన జేఎస్ కలయ్‌మణి చేతులు మీదుగా బ్లాక్‌బెల్టులను స్వీకరించారన్నారు. బ్లాక్ బెల్టులు సాధించిన వీవీఎస్ రామకృష్ణ, కీర్తనలను ప్రిన్సిపాల్, హెచ్ఎం శర్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థుల ర్యాలీ

ముదినేపల్లి రూరల్: మండలంలోని వడాలి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు గ్రామంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బేటీబచావో, బేటీ పడావో కార్యక్రమం పేరుతో ఈ ర్యాలీని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు బీఎస్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పర్యవేక్షణలో ర్యాలీ జరిగింది. ఉపాధ్యాయులు సీహెచ్ నాగమల్లేశ్వరరావు, ఎస్.వాసవి, ఎంఎస్ సత్యనారాయణ, బీఎస్ ప్రకాశరావు, సలోమీ పాల్గొన్నారు.

మినీ బ్యాంక్ వినియోగించుకోవాలి

మండవల్లి: గ్రామాల్లో బ్యాంకు మిత్ర సర్వీసు పాయింట్ మినీ బ్యాంకుగా పని చేస్తుందని, ఖాతాదారులు వినియోగించుకోవాలని స్థానిక ఇండియన్ బ్యాంక్ మేనేజర్ దుర్గారావు కోరారు. మండలంలోని పెరికెగూడెం గ్రామంలో జీ మహాలక్ష్మిని బ్యాంకు మిత్రగా నియమించారు. ఇండియన్ బ్యాంకు మిత్ర సర్వీస్ పాయింట్‌ను సర్పంచ్ పెరుమాళ్ల పద్మ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సామాజిక భద్రతా పథకాలు, పొదుపుపై మేనేజర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐక్య వేదిక జిల్లా కార్యదర్శి ఎల్ఎస్ భాస్కరరావు, బ్రదర్ జి.అనిల్‌కుమార్, పెరుమాళ్ల సత్యనారాయణ, వీ శ్రీనివాసాచార్యులు, సీహెచ్ శివ తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన

మండవల్లి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీఓ మల్లీశ్వరి, హౌసింగ్ డీఈ రమణమూర్తి ఆధ్వర్యంలో గురువారం హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన, ప్రోత్సాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వెంటనే గృహ నిర్మాణాలు ప్రారంభించాలని కోరారు. సర్పంచ్ మెండా ఝాన్సీ, కాంట్రాక్టర్ నారాయణరెడ్డి, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ లలితకుమారి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





గ్రామపంచాయితీ కార్యాలయము, కైకలూరు

టెండరు నోటీసు

[illegible]

క్ర.సం.	పని వివరణ			కాలం	ధరావతు
1.	[illegible]		36	ది. 01/04/2023 నుండి ది. 31/03/2024 వరకు	[illegible]
2.	[illegible]		20	ది. 01/04/2023 నుండి ది. 31/03/2024 వరకు	[illegible]
3.	[illegible]		20	ది. 01/04/2023 నుండి ది. 31/03/2024 వరకు	[illegible]
4.	[illegible]		12	ది. 01/04/2023 నుండి ది. 31/03/2024 వరకు	[illegible]
5.	[illegible]		2	ది. 01/04/2023 నుండి ది. 31/03/2024 వరకు	[illegible]
మొత్తం			90		

[illegible]

